తేదీ: 10.04.2026

# పత్రిక ప్రకటన

## తెలంగాణ పోలీసుల ఎదుట 36 ఆయుధాలు మరియు 800 గ్రాముల బంగారం తో పాటు జనజీవన స్రవంతిలో కలిసిన, పిఎల్‌జిఏ బెటాలియన్ కమాండర్ మరియు డికేఎస్‌జెడ్‌సి సభ్యుడు సోడి మల్ల @ కేషాల్ @ నిఖిల్; ఎస్‌సిఎం, జేఎంఎండబ్ల్యూపి డివిజనల్ కమిటీ కార్యదర్శి చాప నారాయణ @ గజేందర్ @ మధు; బికె-ఎఎస్ఆర్ డివిజనల్ కమిటీ సభ్యుడు కడ్తి సన్ను @ మంతు సహా 42 మంది సిపిఐ (మావోయిస్టు) కేడర్లు.


- సీనియర్ సిపిఐ మావోయిస్టు నాయకులు జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత, **124** ఆయుధాలతో పాటు **130** మంది కేడర్లు జనజీవన స్రవంతిలో కలిసిన దానికి కొనసాగింపుగా, ఈ రోజు అదనంగా **42** మంది సిపిఐ (మావోయిస్టు) కేడర్లు తమ ఆయుధాలతో జనజీవన స్రవంతిలో చేరడం జరిగింది.
- మొత్తం ముప్పై ఆరు (**36**) తుపాకులు, వాటిలో ఐదు (**05**) ఏకే-47 రైఫిళ్లు, నాలుగు (**04**) ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, మూడు (**03**) ఇన్సాస్ రైఫిళ్లు, ఆరు (**06**) **.303** రైఫిళ్లు, ఒక (**01**) 9ఎంఎం స్టెన్ గన్, రెండు (**02**) 8ఎంఎం రైఫిళ్లు, పది (**10**) సింగిల్-షాట్ గన్లు, ఒక (**01**) 9ఎంఎం పిస్టల్, రెండు (**02**) రివాల్వర్లు, ఒక (**01**) బీజీఎల్ గన్ మరియు ఒక (**01**) ఎయిర్ గన్, వివిధ క్యాలిబర్‌లకు చెందిన **1007** తూటాలతో సహా **800 గ్రాముల** బంగారం కూడా వీరు పోలీసులకు అప్పగించినారు.
- ఈ రోజు వీరు నలభై రెండు (**42**) మంది జనజీవన స్రవంతిలో కలవడం ద్వారా సిపిఐ (మావోయిస్టు) యొక్క మూడు **"మ్యాజిక్ వెపన్స్"** లో అత్యంత కీలకమైన "పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పిఎల్‌జిఎ)" పూర్తిగా కనుమరుగు అయిపోయింది.
- సిపిఐ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ లోని నాయకులందరూ లొంగిపోయిన తర్వాత, మిగిలిన తెలంగాణ రాష్ట్ర కమిటీ **(TSC)** కేడర్ అందరూ కూడా ఈరోజు జన జీవన స్రవంతి లో కలవడం ద్వారా సిపిఐ (మావోయిస్టు) యొక్క తెలంగాణ రాష్ట్ర కమిటీ ఉనికి పూర్తిగా లేకుండా పోయింది. తెలంగాణ రాష్ట్రం ఇప్పుడు సిపిఐ (మావోయిస్టు) సాయుధ దళాల నుండి సంపూర్ణంగా విముక్తి కాబడింది.

### అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) క్యాడర్ల వివరాలు:

### Formation & Cadre wise Abstract

| Formation | SCM/BnP CM | DVCM/ CyPCM | ACM/PPCM | PM | Total |
|---|---|---|---|---|---|
| PLGA Btn | 01 | 03 | 08 | 09 | **21** |
| TSC | 01 | 02 | 05 | 03 | **11** |
| DKSZC | - | - | 05 | 05 | **10** |
| **Total** | **02** | **05** | **18** | **17** | **42** |

## I. PLGA Battalion (21 cadres):

| వరుస సంఖ్య | పేరు & వివరాలు | ర్యాంక్ | ఫోటో |
|---|---|---|---|
| 1. | **సోడి మల్ల @ కేసాల్ @ నిఖిల్**, s/o భీమా, age 47 సంవత్సరాలు, n/o ఎంటపాడ్ గ్రామం, చింతగుఫ్పా పోలీస్ స్టేషన్, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.<br><br>**Education:** ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుకుమా జిల్లా, కుంట ప్రభుత్వ హై స్కూల్‌లో **8**వ తరగతి వరకు చదివాడు.<br><br>**Party Life:**<br>**1995**లో బాలల సంఘంలో చేరాడు,<br>**2001**లో కిస్తారం LOSలో సిపిఐ (మావోయిస్టు) పార్టీలో చేరాడు,<br>**2002**లో ప్లాటూన్ నం. 4కి బదిలీ అయ్యాడు, 6 నెలల తరువాత DKSZC సిబ్బందికి బదిలీ అయ్యాడు,<br>**2005**లో PPCMగా ప్రమోషన్ పొందాడు,<br>**2008**లో DVCMగా ప్రమోషన్ పొందాడు,<br>**2009**లో సౌత్ బస్తర్ డివిజనల్ కమిటీకి బదిలీ అయ్యి కుంట ఏరియా కమిటీ ఇన్‌చార్జ్‌గా పనిచేశాడు,<br>**2010**లో కుంట మరియు కెర్లపాల్ ఏరియా కమిటీ ఇన్‌చార్జ్‌గా ఉన్నాడు,<br>**2021**లో PLGA బటాలియన్ 2వ కంపెనీ కమాండర్‌గా బదిలీ అయ్యాడు,<br>**2022**లో BNPCM (బటాలియన్ పార్టీ కమిటీ సభ్యుడు) గా ప్రమోషన్ పొందాడు,<br>**2023**లో PLGA బటాలియన్ డిప్యూటీ కమాండర్‌గా ప్రమోషన్ పొందాడు,<br>**2025** డిసెంబర్‌లో DKSZCలో SZCMగా ప్రమోషన్ పొందడంతో పాటు, బడ్సే దేవా లొంగిపోయిన తరువాత PLGA బటాలియన్ ఇన్‌చార్జ్‌గా నియమించబడ్డాడు. | **DKSZC సభ్యుడు మరియు PLGA బటాలియన్ ఇన్‌చార్జ్** |  |
| 2. | **మడవి మాడ @ రవీందర్**, s/o సోముడు, age 30 సంవత్సరాలు, n/o రేగడగట్ట గ్రామం, భేజ్జి పోలీస్ స్టేషన్, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **సివైపిసిఎం / డివిసిఎం** |  |
| 3. | **పునెం సుక్కు**, s/o మాసా, age 35 సంవత్సరాలు, n/o గంగలూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చోకనపాల్ గ్రామం, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **సివైపిసిఎం / డివిసిఎం** మరియు ప్లాటూన్-3 కమాండర్, కంపెనీ-1 |  |
| 4. | **హేమ్లా లచ్చి @ మాసే @ శీలా**, age 40 సంవత్సరాలు, n/o ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **సివైపిసిఎం / డివిసిఎం** |  |

| | | | |
|---|---|---|---|
| 5. | **సోడి భీమా** @ **రంజిత్**, s/o సుక్కు, age 25 సంవత్సరాలు, n/o కొమటపల్లి గ్రామం, తర్రెం పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 6. | **తాటి రాజు** @ **రంజిత్**, s/o సుక్కు, age 28 సంవత్సరాలు, n/o బండగూడెం గ్రామం, బాసగూడ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 7. | **కొవ్వాసి రాజు** @ **రమేష్**, s/o మాధే, age 28 సంవత్సరాలు, n/o అవుట్పల్లి గ్రామం, తర్రెం పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 8. | **మూడియం భీమా** @ **రింకు**, s/o భీమా, age 26 సంవత్సరాలు, n/o తాడిమెట్లా గ్రామం, చింతగుఫ్పా పోలీస్ స్టేషన్, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 9. | **మడకం భీమీ** @ **సునిత**, d/o సుక్కా, age 28 సంవత్సరాలు, n/o పువ్వర్తి గ్రామం, తర్రెం పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 10. | **పొడియం గంగి** @ **సుందరి**, d/o ఇడుమా, age 25 సంవత్సరాలు, n/o మెతగూడెం గ్రామం, పమేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 11. | **సోడి భీమి** @ **మాలతి**, d/o సోనా, w/o మడకం దేవ @ అనిల్, డీవీసీఎం, age 30 సంవత్సరాలు, n/o ధన్నికర్కా గ్రామం, దంతేవాడా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం / ఎసిఎం** |  |
| 12. | **కుడం దేవి**, d/o గంగా, w/o మడవి ఇంగ, age 24 సంవత్సరాలు, n/o చిన్న కేద్వాల్ గ్రామం, చింతగుప్పా పోలీస్ స్టేషన్, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పిపిసిఎం/ ఎసిఎం** |  |
| 13. | **మడకం జోగి**, d/o జోగా, age 28 సంవత్సరాలు, n/o గొమ్ముగూడెం గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 14. | **పునెం ఐతె** @ **పార్వతి**, d/o పండు, age 27 సంవత్సరాలు, n/o కొర్సిల్ గ్రామం, గంగలూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 15. | **పొడియం సుంబారి** @ **అంజలి**, d/o late ఇత్తు, age 20 సంవత్సరాలు, n/o కొక్కేటా గ్రామం, భైరంగఢ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 16. | **మడకం ఇడుమ** @ **నరేష్**, s/o నంగా, age 24 సంవత్సరాలు, n/o గొమ్ముగూడెం గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |
| 17. | **కుంజం భీమా**, s/o ఉర, age 23 సంవత్సరాలు, n/o చుట్వాయి గ్రామం, తర్రెం పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |

| | | | |
|---|---|---|---|
| 18. | **మడకం ఇడుమ**, s/o బద్రు, age 23 సంవత్సరాలు, n/o యతపాల్ గ్రామం, మిర్తూరు పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |
| 19. | **మడవి జోగా**, s/o సోముడు, age 25 సంవత్సరాలు, n/o లింగాపురం గ్రామం, ఉసూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |
| 20. | **కుంజం సోను @ నవీన్**, age 20 సంవత్సరాలు, n/o పురంగెల్ గ్రామం, బచెలి పోలీస్ స్టేషన్ పరిధి, దంతేవాడా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |
| 21. | **పునెం సోము @ రాకేష్**, age 20 సంవత్సరాలు, n/o మద్రంపారా, పిడియా గ్రామం, గంగులూరు పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |

## II. Telangana State Committee (TSC) (11 cadres):

| **వరుస సంఖ్య** | **పేరు & వివరాలు** | **ర్యాంక్** | **ఫోటో** |
|---|---|---|---|
| 22. | **చాప నారాయణ @ గజేందర్ @ మధు**, s/o చాప భీమయ్య, age 40 సంవత్సరాలు, n/o బండారుపల్లి గ్రామం, ఎల్మిడి పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఎస్‌సీఎం, JMMWP సెక్రటరీ మరియు TSC సైనిక విభాగం ఇంచార్జ్** |  |
| 23. | **కడ్తి సన్ను @ మంతు**, s/o late మోడల్, age 40 సంవత్సరాలు, n/o సొక్కనపాల్ గ్రామం, గంగులూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.<br>**పార్టీ జీవితం:**<br>**2003**లో GRD మిలిషియాలో చేరాడు<br>**2005**లో గంగులూర్ ACలో సిపిఐ (మావోయిస్టు) పార్టీలో చేరాడు,<br>**2006**లో **TSC**కి బదిలీ అయ్యి 15వ ప్లాటూన్, జంపన్న ఇన్‌చార్జ్‌గా పనిచేశాడు<br>**2009**లో మంగి AC, ఆదిలాబాద్ జిల్లా కి బదిలీ అయ్యాడు<br>**2010**లో ACMగా ప్రమోషన్ పొందాడు<br>**2011**లో వత్తం సొంకి @ అరుణ (డీవీసీఎం)తో వివాహం చేసుకున్నాడు<br>**2015**లో చెర్లా LGSకి ACMగా బదిలీ అయ్యాడు<br>**2019**లో మనుగూరు AC సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించాడు<br>**2025**లో డీవీసీఎం గా ప్రమోషన్ పొందాడు | **డివిసిఎం** |  |
| 24. | **మోడియం మున్ని @ మంజుల**, d/o late జోగయ్య, age 43 సంవత్సరాలు, n/o బోదిలి గ్రామం, మిర్తూరు పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **డివిసిఎం** |  |
| 25. | **కుంజం ఇడుమాల్ @ మహేందర్**, s/o సమ్మయ్య, n/o తడపాల గ్రామం, వెంకటాపురం పోలీస్ స్టేషన్, ములుగు జిల్లా, తెలంగాణ. | **ఎసిఎం** |  |

| | | | |
|---|---|---|---|
| 26. | సుపో ఉంగా @ సునీల్, s/o దేవా, age 30 సంవత్సరాలు, n/o మల్లంపేట గ్రామం, ఉసూర్ పోలీస్ స్టేషన్ పరిధి, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.<br>* ఇతడు టిఎస్‌సికి చెందిన 800 గ్రాముల బంగారాన్ని అప్పగించినాడు. | **ఏసిఎం** |  |
| 27. | **పొడియం లక్ష్మి**, d/o ఉంగా, age 28 సంవత్సరాలు, n/o కొనన్ గూడ గ్రామం, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** |  |
| 28. | **ముస్సాకీ దేవే**, d/o పొదియా, age 30 సంవత్సరాలు, n/o మీనగట్ట గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** |  |
| 29. | **డొడ్డి సోముడు @ శంకర్**, s/o భద్రు, age 26 సంవత్సరాలు, n/o మెస్సమ్ గ్రామం, జగుర్గొండ పోలీస్ స్టేషన్ పరిధి, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** |  |
| 30. | **మడవి సోమిడి @ లతా**, d/o దేవా, age 23 సంవత్సరాలు, n/o కోమటపల్లి గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 31. | **కరటం ఉరే @ రణిత**, d/o మంగు, age 22 సంవత్సరాలు, n/o అవుట్పల్లి గ్రామం, బసగూడా పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 32. | **పునెం రామే @ క్రాంతి**, d/o లక్కు, age 20 సంవత్సరాలు, w/o కుంజం ఇడుమాల్ @ మహేందర్, n/o కొండపల్లి గ్రామం, పమేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |

## III. Dandakaranya Special Zonal Committee (DKSZC) (10 cadres):

| వరుస సంఖ్య | పేరు & వివరాలు | ర్యాంక్ | ఫోటో |
|---|---|---|---|
| 33. | **పునెం మోట్టు @ జగ్గు**, s/o సోమ్లు, age 30 సంవత్సరాలు, n/o పుంబడ్ గ్రామం, గంగలూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** |  |
| 34. | **డొడ్డి ఐతు @ కిషోర్**, s/o సోమ, age 40 సంవత్సరాలు, n/o బిటిల్ పారా, కోటగూడా గ్రామం, పూసుబాక పంచాయత్, బాసగూడ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** మరియు బసగూడా LOS కమాండర్. |  |
| 35. | **గొన్నే హిడిమె**, w/o మడకం నందయ్య @ జితు, age 22 సంవత్సరాలు, n/o పెద్ద ధర్మారం గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఏసిఎం** |  |
| 36. | **కుంజం లచ్చు**, s/o కుంజం బుస్కా, age 28 సంవత్సరాలు, జాతి: కోయ, n/o సాప్పడ్ గ్రామం, ఊసూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. | **ఏసిఎం** |  |

| | | | |
|---|---|---|---|
| 37. | **పూనెం శాంతి @ సునీత**, w/o హేమ్లా రాజు @ ఆకాష్, డీవీసీఎం, age 30 సంవత్సరాలు, n/o సావ్నార్ గ్రామం, గంగులూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **ఎసిఎం** |  |
| 38. | **మడకం బుద్ర**, s/o నందా, age 45 సంవత్సరాలు, n/o నర్సాపూర్ గ్రామం, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. | **పార్టీ సభ్యుడు** |  |
| 39. | **కుంజం భీమా**, s/o జోగా, age 30 సంవత్సరాలు, n/o నర్సాపూర్ గ్రామం, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్. | **పార్టీ సభ్యుడు** |  |
| 40. | **మడకం ఉంగి**, d/o ముయా, age 21 సంవత్సరాలు, n/o మారెడుబాక గ్రామం, ఉసూర్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యురాలు** |  |
| 41. | **రవ్వా సన్నా @ గుడ్డు**, s/o రవ్వా దేవా, age 18 సంవత్సరాలు, n/o తెట్టమడుగు గ్రామం, కిస్తారం పోలీస్ స్టేషన్, సుకుమా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |
| 42. | **ఆవ్కా శ్రీను**, s/o ఆవ్కా భీమ, age 20 సంవత్సరాలు, n/o భట్టిగూడెం గ్రామం, పామేడ్ పోలీస్ స్టేషన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. | **పార్టీ సభ్యుడు** |  |

## అప్పగించిన ఆయుధాలు, తూటాలు మరియు ఇతర సామగ్రి:

- పై **42 మంది** మావోయిస్టు కేడర్లందరూ జనజీవన స్రవంతిలోకి రావడమే కాకుండా వారి వద్ద ఉన్న **(36)** తుపాకులతో పాటుగా**,** వివిధ కాలిబర్లకు చెందిన **(1007)** తూటాలను**,** **(02)** గ్రెనేడ్లను మరియు **800** గ్రాముల బంగారం పోలీసులకు అప్పగించారు.

| S.No. | Name of weapon | No. of weapons | No. of Magazines | No. of Ammunition |
|---|---|---|---|---|
| 1. | 7.62 AK-47 rifles | 05 | 16 | 281 |
| 2. | 7.62 SLRs | 04 | 10 | 127 |
| 3. | 5.56 INSAS rifles | 03 | 08 | 121 |
| 4. | 9mm Sten Gun | 01 | 01 | 29 |
| 5. | .303 Rifles | 06 | 06 | 221 |
| 6. | 8mm Rifle | 02 | 02 | 133 |
| 7. | 9mm Auto Pistol | 01 | 01 | 14 |
| 8. | .38 Revolver | 02 | -- | 49 |
| 9. | Single Shot country made guns | 10 | -- | -- |
| 10. | BGL gun | 01 | -- | -- |
| 11. | Air gun | 01 | -- | -- |
| 12. | 12 bore cartridges | -- | -- | 31 |
| 13. | .32 SA Ball long | -- | -- | 01 |
| | **Total:** | **36** | **44** | **1007** |

- Country made grenades – 02
- Gold – 08 biscuits of 100 grams each – total 800 grams**.**

## పునరావాస ప్రయోజనాలు:

- తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానానికి అనుగుణంగా:
  - రాష్ట్ర కమిటీ సభ్యులు **(SCM)** కు ఇరవై లక్షల **(₹20,00,000/- )** రూపాయలు,
  - డివిజనల్ కమిటీ కార్యదర్శి **(DVCS)** కు ఎనిమిది లక్షల **(₹8,00,000/- )** రూపాయలు,
  - డివిజనల్ కమిటీ సభ్యులు **(DVCM)** కు ఐదు లక్షల **(₹5,00,000/- )** రూపాయలు,
  - ఏరియా కమిటీ సభ్యులు **(ACM)** కు నాలుగు లక్షల **(₹4,00,000/-)** రూపాయలు,
  - పార్టీ సభ్యుల **(PM)**కు ఒక లక్ష **(₹1,00,000/-)** రూపాయలు నగదు బహుమతి ప్రకటించబడింది.

- కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం, ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ఈ క్రింద చూపిన ప్రోత్సాహకాలు లభిస్తాయి.

| LMG | AK-47 rifle | INSAS rifle | SLR | .303 rifle | 12 bore/single shot gun | 9mm Pistol/Carbine/ .38 Revolver |
|---|---|---|---|---|---|---|
| 5,00,000 రూ.లు | 4,00,000 రూ.లు | 2,00,000 రూ.లు | 2,00,000 రూ.లు | 1,00,000 రూ.లు | 30,000 రూ.లు | 25,000 రూ.లు |

- ఈరోజు ఆయుధాలతో పాటు జనజీవన స్రవంతిలో కలిసిన నలభై రెండు **(42)** మంది **అజ్ఞాత** సిపిఐ (మావోయిస్టు) కేడర్లకు, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహాయ మరియు పునరావాస విధానంలో భాగంగా వీరికి అందాల్సిన రివార్డు మొత్తం ఒక కోటి తొంబై మూడు లక్షల రూపాయల (రూ. **1,93,00,000/-)** ను వీరికి పంపిణీ చేయబడుతుంది.
- తెలంగాణకు చెందిన క్యాడర్ అయిన కుంజం ఇడుమల్ **@** మహేందర్, ఎసిఎం కు వచ్చే రివార్డు (రూ. **4,00,000/-)** మొత్తాన్ని డిమాండ్ డ్రాఫ్ట్/చెక్కు ద్వారా ఈరోజు అందజేయబడుతున్నది.
- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన మిగతా **41** మంది క్యాడర్లకు, ప్రతి ఒక్కరికి **₹25,000** చొప్పున తక్షణ ఆర్థిక సహాయంగా అందజేయబడింది. మిగిలిన రివార్డు డబ్బు మొత్తం వీరు, వీరి గుర్తింపునకు అవసరమైన పత్రాల **(ఆధార్**, **PAN కార్డులు)** ప్రక్రియ పూర్తి అయి, వారు బ్యాంకు ఖాతాలు తెరిచిన తర్వాత **DD/ Cheque** రూపంలో పంపిణీ చేయబడుతుంది.
- తెలంగాణలో జనజీవన స్రవంతిలో కలిసిన **అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) క్యాడర్లందరికి**, వారి స్వస్థలంతో సంబంధం లేకుండా, తగిన ఆరోగ్య సంరక్షణ అందించబడుతోంది. తెలంగాణ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చినట్లుగా, తెలంగాణలో **2024** మరియు **2026** మధ్య జనజీవన స్రవంతిలో కలిసిన సిపిఐ (మావోయిస్టు) క్యాడర్లందరికీ ఆరోగ్య కార్డుల జారీ ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతున్నది, త్వరలో వారందరికీ ఆరోగ్య కార్డులు **(Health Cards)** జారీ చేయబడతాయి.
- జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు కేడర్ల యొక్క పునరావాస విధానం కింద వీరికి లభించవలసిన అన్ని అదనపు ప్రయోజనాలన్నీ కూడా త్వరితగతిన అందజేయబడతాయి, తద్వారా వీరంతా గౌరవంగా మరియు భద్రంగా తమ జీవితాన్ని పునర్నిర్మించుకునేలా అవకాశం కల్పించబడుతోంది.

## తెలంగాణ పోలీసుల కృషిని ప్రశంసించిన తెలంగాణ డిజిపి:

- స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ పోలీసులు అంకితభావంతో మరియు సమన్వయంతో చేసిన కృషిని తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ప్రశంసించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ పోలీసులు

వృత్తిపరమైన నైపుణ్యంతో నిరంతరం చేసిన కృషివల్ల నలభై రెండు (**42**) మంది అజ్ఞాత **CPI** (మావోయిస్టు) కేడర్లు, ముప్పై ఆరు (**36**) ఆయుధాలు, (**1007**) తూటాలు, రెండు (**02**) హ్యాండ్ గ్రెనేడ్లు మరియు **800** గ్రాముల బంగారం తో సహా జనజీవన స్రవంతిలోకి రావడం జరిగింది.

## వ్యూహాత్మక సందర్భం మరియు ప్రభావం:

- ఈ క్రింద చూపబడిన తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయిన సిపిఐ (మావోయిస్టు) క్యాడర్ల సంఖ్యను మరియు వారు అప్పగించిన ఆయుధాలను బట్టి చూస్తే, మావోయిస్టు పార్టీ క్రమంగా క్షీణించడమే కాకుండా సంపూర్ణంగా పతనం అయిపోతుందనే విషయం స్పష్టమవుతోంది.

### Year wise Surrenders from 2024 - 2026

| Year | CCMs | SCMs | RCM | DVCS/DVCMs | ACS/ACMs | PMs | Total |
|---|---|---|---|---|---|---|---|
| 2024 | - | 01 | - | 01 | 22 | 23 | 47 |
| 2025 | 02 | 11 | - | 20 | 57 | 419 | 509 |
| **2026** | 02 | 09 | 01 | 19 | 70 | 104 | 205 |
| **Total** | **04** | **21** | **01** | **40** | **149** | **546** | **761** |

### Year wise recovery of Firearms from 2024 - 2026

| Sl.No. | Firearms | 2024 | 2025 | 2026 | Total |
|---|---|---|---|---|---|
| 1. | LMGs | 1 | 1 | 3 | **5** |
| 2. | 7.62 AK-47 Rifle | 6 | 4 | 44 | **54** |
| 3. | COLT riffle - US made | - | - | 1 | **1** |
| 4. | TAVOR CQB weapon - Israel made | - | - | 1 | **1** |
| 5. | 5.56 INSAS Rifle | 2 | 10 | 34 | **46** |
| 6. | 7.62 SLR | 3 | 12 | 32 | **47** |
| 7. | G3 rifle | 1 | 1 | - | **2** |
| 8. | 30.06 mm Spring Field Rifle | 1 | - | - | **1** |
| 9. | 7.62mm rifle Bolt Action | 1 | - | 1 | **2** |
| 10. | 7.62 mm FAL rifle | - | - | 1 | **1** |
| 11. | US carbine Cal .30 M1 | - | - | 1 | **1** |
| 12. | .303 Rifles | 4 | 10 | 24 | **38** |
| 13. | 7.65 MM Rifle | 4 | - | - | **4** |
| 14. | 9 mm Carbine | 1 | - | 2 | **3** |
| 15. | 9mm Sten Gun | - | - | 1 | **1** |
| 16. | 8mm bolt action rifle | 1 | - | 4 | **5** |
| 17. | 8mm rifle | - | 7 | - | **7** |
| 18. | Single shot gun | 4 | 1 | 39 | **44** |
| 19. | SBBL Gun | 1 | 5 | - | **6** |
| 20. | 9MM Pistol | 4 | - | 3 | **7** |
| 21. | .38 Revolver | - | - | 2 | **2** |
| 22. | DBBL Gun | 1 | - | - | **1** |
| 23. | BGL Guns | - | 5 | 7 | **12** |
| 24. | Tapancha | 1 | 1 | - | **2** |
| 25. | Air Gun | - | 3 | 6 | **9** |
| | **Total** | **36** | **60** | **206** | **302** |

## 2026 సంవత్సరంలో ఇప్పటివరకు తెలంగాణ పోలీసుల కృషి వల్ల సాధించిన అత్యుత్తమ ఫలితాలు:

- తెలంగాణ పోలీసులు **2026** సంవత్సరంలో వామపక్ష తీవ్రవాదాన్ని ఎదుర్కోవడంలో అసాధారణమైన నిబద్ధతను, వ్యూహాత్మక సామర్థ్యాన్ని ప్రదర్శించి, అద్భుతమైన విజయాలను సాధించారు.
- **2026**వ సంవత్సరంలో (నేటి వరకు) తెలంగాణలో మొత్తం **205** మంది అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్ లు లొంగిపోయారు. ఇది ప్రభుత్వ పునరావాస విధానాలపై పెరుగుతున్న విశ్వాసాన్ని మరియు తెలంగాణ పోలీసులు నిరంతరం చేస్తున్న కృషిని ప్రతిబింబిస్తుంది .
- **2026**వ సంవత్సరంలో లొంగిపోయిన వారిలో**,** ఇద్దరు **(02)** కేంద్ర కమిటీ సభ్యులు (**CCM**లు)**,** తొమ్మిది **(09)** మంది రాష్ట్ర కమిటీ సభ్యులు (**SCM**లు), ఒక **(01)** ప్రాంతీయ కమిటీ సభ్యుడు (**RCM**)**,** పందొమ్మిది **(19)** మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు (**DVCS/DVCM**)**,** డెబ్బై **(70)** మంది ఏరియా కమిటీ కార్యదర్శులు/సభ్యులు (**ACS**లు/**ACM**లు) మరియు నూట నాలుగు **(104)** మంది పార్టీ సభ్యులు (**PM**లు) ఉన్నారు**.**
- కేంద్ర కమిటీ సభ్యులు **(CCMs),** రాష్ట్ర కమిటీ సభ్యులు **(SCMs),** రీజినల్ కమిటీ సభ్యుల **(RCMs)** లతో సహా అగ్ర శ్రేణి మరియు మధ్యస్థాయి నాయకత్వం లొంగిపోవడం వల్ల సిపిఐ (మావోయిస్టు) యొక్క సంస్థాగత నిర్మాణానికి స్పష్టమైన మరియు కోలుకోలేని దెబ్బ తగిలింది.
- అంతేకాకుండా**, 2026**లోనే తెలంగాణలో రెండు వందల ఆరు **(206)** తుపాకులను స్వాధీనం చేసుకోవడం వల్ల సిపిఐ (మావోయిస్టు) యొక్క సాయుధ బలం దాదాపుగా క్షీణించింది.
- మొత్తంమీద, **2026**లో స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ నేతృత్వంలో తెలంగాణ గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల కృషి, తీవ్రవాదంపై జరిపిన పోరాటంలో ఒక కీలక మలుపును సూచిస్తోంది. **2026** ప్రారంభంలోనే ఉన్నత శ్రేణి నాయకత్వంతో పాటు సీనియర్ కేడర్లు లొంగిపోవడం వల్ల మావోయిజం తన ఉనికి కొరకు చేస్తున్న పోరాటంలో చిట్ట చివరి దశకు చేరుకున్నది.
- ఈరోజు జరిగిన **42** మంది లొంగుబాట్లతో, మొత్తం తెలంగాణ స్టేట్ కమిటీ (**TSC**) పూర్తిగా నిర్వీర్యం అవ్వడమే కాకుండా తెలంగాణలో దాని సంస్థాగత ఉనికి పూర్తిగా నిర్మూలించబడింది. తెలంగాణ ఇప్పుడు సాయుధ దళాలు/నక్సలిజం నుండి పూర్తిగా విముక్తి పొందింది.
- ఈరోజు సిపిఐ (మావోయిస్టు) యొక్క అత్యంత కీలక సాయుధ విభాగాల్లో ఒకటైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (**PLGA**) బెటాలియన్‌కు చెందిన మిగిలిన అండర్‌గ్రౌండ్ కేడర్లు, వారి ఆధునిక ఆయుధాలతో లొంగిపోవడంతో **PLGA** సంపూర్ణంగా నిర్మూలించబడడమేకాకుండా, వారి ఆయుధ సంపత్తి మొత్తం కూడా తరిగి పోయినట్లుగా పరిగణించవచ్చు.

## తెలంగాణకు చెందిన అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్‌ల సంవత్సరాల వారీగా క్షీణత:

| Year | CCMs | SCMs | RCM | DVCS/DVCMs | ACS/ACMs | PMs | Total |
|---|---|---|---|---|---|---|---|
| 2023 | 11 | 24 | 1 | 36 | 23 | 30 | 125 |
| 2024 | 11 | 24 | - | 27 | 20 | 17 | 99 |
| 2025 | 05 | 08 | - | 14 | 18 | 10 | 55 |
| 2026 | 02 | 02 | - | 01 | - | - | 05 |

- తెలంగాణకు చెందిన కేవలం అయిదుగురు **(05)** అండర్‌గ్రౌండ్ కేడర్లు మాత్రమే మిగిలి ఉండి**,** వారు తెలంగాణ వెలుపల ఛత్తీస్‌గఢ్ సహా ఇతర రాష్ట్రాల్లో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. వారిలో ఇద్దరు **(02)** సిపిఐ (మావోయిస్టు) సెంట్రల్ కమిటీ సభ్యులు (**CCMs).** గణపతి, **CCM 2007** నుంచి సిపిఐ

(మావోయిస్టు) క్రియాశీల కార్యకలాపాలకు దూరంగా ఉన్నప్పటికీ, నామమాత్రంగా **CCM**గా కొనసాగుతున్నారు. PW/సిపిఐ (మావోయిస్టు) చరిత్రను పరిగణనలోకి తీసుకుంటే, ఆయన తెలంగాణకు చెందిన ముఖ్యమైన ఏకైక కేడర్‌గా మిగిలి ఉన్నారు.

- తెలంగాణ ప్రభుత్వ మరియు గౌరవ ముఖ్యమంత్రి గారి తరఫున, తెలంగాణకు చెందిన మిగిలిన ఐదుగురు (05) అజ్ఞాత మావోయిస్టు కేడర్లు— ముప్పాల లక్ష్మణ రావు **@** గణపతి, **CCM;** పసునూరి నరహరి @ సంతోష్, **CCM;** జాడే రత్నా బాయి @ సుజాత, **SCM;** వార్త శేఖర్ @ మంగ్తు, **SCM;** రంగబోయిన భాగ్య @ రూపి, **ACM—**కు, వారు సాయుధ పోరాటాన్ని విరమించి జన జీవన స్రవంతిలో చేరి, తెలంగాణ ప్రభుత్వ లొంగుబాటు మరియు పునరావాస విధానం ద్వారా లభించే ప్రయోజనాలను పొందాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నాము.

********